# పట్టణాభివృద్ధిలో రాజీ లేదు

3



సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 23 నవంబర్ 2023 పేజీలు 8

## పరిశ్రమల ఏర్పాటుకు

# చేయిపట్టి నడిపించాలి





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది.. తమ కాళ్లపై తాము నిలబడుతూ మరి కొంతమందికి ఉపాధి కల్పించే సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో అమలవుతున్న ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపించాలని అధికారులు, బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన 6వ జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్షా కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశాలు జరిగాయి. గత సెప్టెంబర్ 26న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల

- పథకాలను సద్వినియోగం చేసుకునేలా యువతను ప్రోత్సహించాలి
- ఎస్సీ, ఎస్టీ, మహిళలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు

మిగతా 2లో



అభ్యంతరాలు, క్లైమ్స్‌ను

# ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం

**జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** సంక్షిప్త ఓటర్ల జాబితాకు సంబంధించి నమోదవుతున్న అభ్యంతరాలు, క్లైమ్స్‌ను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు కలెక్టరేట్లో మిగతా 2లో...



# చిన్న చిన్న మార్పులతో..

## ట్రాఫిక్‌ను నిరోధించవచ్చు

**డిప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని**

2

## నువ్వు నేను చూసుకుందాం అంటే దేనికైనా రెడీ

వివరాలు 4లో

## రాబోయే ఎన్నికలకు 16 మంది నోడల్ అధికారులు నియామకం



వివరాలు 8లో...



మంచి చేసే ప్రభుత్వాన్ని

# ఆశీర్వదించండి

- చంద్రబాబుది గ్రాఫిక్స్ పరిపాలన
- జగన్‌ది పేదల పక్షాన నిలబడే పాలన
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉన్నత పదవులతో పాటు గౌరవం
- ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

వివరాలు 6లో

(మొదటిపేజీ తరువాయి)

### అభ్యంతరాలు, క్లైమ్స్‌ను

## ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం

ఓటర్ల జాబితాపై జరుగుతున్న వివిధ ప్రక్రియలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 27 తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని జాబితాపై నాటి నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు, మార్పులు చేర్పులు, కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించి ఫారం 6,7,8 దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఆన్లైన్ అఫ్ లైన్‌లో నమోదవుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధంగా డిసెంబర్ 26వ తేదీ నాటికీ పెండింగ్ లేకుండా అన్ని దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఫారం 6కు సంబంధించి 2023 ఏప్రిల్ 15వ తేదీ నుండి నేటి వరకు ఆఫ్లైన్, ఆన్లైన్ లలో 87,649 దరఖాస్తులు రాగా వాటిని క్షేత్రస్థాయిలో విచారించి అంగీకరించిన 53,046 దరఖాస్తులను ఈ-రోల్ లో అప్డేట్ చేశామని, ఇంకనూ 28 వేల 72 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. ఫారం 7కు సంబంధించి 83,700 దరఖాస్తులు రాగా వాటిలో 53 వేల46 దరఖాస్తులు ఈ- రోల్ లో అప్డేట్ చేయగా 28వేల72 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. ఫారం 8 లో 1,83,606 దరఖాస్తులు రాగా వాటిలో 1,49,627 దరఖాస్తులను ఈ-రోల్ లో అప్డేట్ చేశామని 31,504 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. అన్ని దరఖాస్తులను బిఎల్ఓ లు, ఏఈఆర్వోలు, ఈఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల సంబంధించి వివిధ కార్యకలాపాలు పర్యవేక్షించేందుకు నోడల్ అధికారుల నియామకం పూర్తి చేశామని అన్నారు. జిల్లాకు బి. శ్రీధర్ రోల్ అబ్జర్వర్‌గా ఎన్నికల కమిషన్ నియమించిందని ఈనెల 28వ తేదీన జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, ఎఎపి పార్టీ ప్రతినిధి కె. పరమేశ్వరావు, బిజెపి పార్టీ ప్రతినిధి కె. గణేష్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఎం. వినోద్ కుమార్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి డివి కృష్ణ, ఐ ఎన్ సి పార్టీ ప్రతినిధి బి. భాను కిశోర్, వైఎస్సార్ సీపీ ప్రతినిధి వై. ఆంజనేయరెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధి జివి. రమణారావు, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ డీటీ రాజేశ్వరి ఉన్నారు.

### ఆంధ్రప్రదేశ్ జగనన్నే గెలవాలి జగనన్నే రావాలి



**నందివాడ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలి పల్లె నిద్రా అనే కార్యక్రమం నందివాడ ఎంపీపీ పెయ్యాల ఆదాం ఆధ్వర్యంలో తుమ్మలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ఆదాం మాట్లాడుతూ ప్రత్యక్ష పరోక్ష నగదు బదిలీల ద్వారా 5343 మంది లబ్ధిదారులకు 16 కోట్ల 77 లక్షల 67 వేల 2 వందల 44 రూపాయల ప్రయోజనం చేకూరుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మరొక 2 కోట్ల 5 లక్షల 79 వేల 9 వందల 5 రూపాయిలు మొత్తం కలిపి సుమారు 18 కోట్ల 83 లక్షల 47 వేల ఒక వంద నలుబది తొమ్మిది రూపాయల లబ్ధి చేకూరిందని ఆదాం తెలియజేశారు.ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు, నందివాడ మండల యంపిపీ పెయ్యల ఆదాం,తుమ్మలపల్లి సర్పంచ్ సింగాల రాధా కృష్ణ,వెన్ననపూడి సర్పంచ్ అరవ మోహన శశి ప్రవీణ్ కుమార్,ఎంపీటీసీ వెన్నా ప్రభావతి,వైసిపి నాయకులు,కందుల నాగ రాజు,గూడపాటి వేంకటేశ్వర రావు,పరిమే అమృత బాబు,పామర్తి మురళి కృష్ణ, వెన్నా లాజరు,లింగం సుందరరావు,అట్లూరి లక్ష్మణ రావు, సింగవరపు ప్రేమ్ కుమార్ వెన్ననపూడి మాజీ సర్పంచ్ నీలం ఉదయ్ కుమార్, కొండపల్లి కుమార్ రెడ్డి,దేసిరెడ్డి రామ్మోహన రెడ్డి,మలిరెడ్డి కృష్ణా రెడ్డి, చింతాడ నాగుర్,గూడపాటి ఇస్సాకు,తమ్మినేని రోమేశ్వర రావు,మేడేపల్లి అశోక్ కుమార్,సచివాలయ కన్వీనర్ గంగుల నాగ రాజు,కోనేరు వేంకటేశ్వరరావు,, మండలంలో గల వివిధ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మండల అధికారులు, నందివాడ మండల ఎంపిడిఓ వియస్. నాగేశ్వరరావు,తహసిల్దార్ బవన్నారాయణ,ఈఓపిఆర్డి జి. శ్రీనివాస రావు, పంచాయతీరాజ్ ఎఇ బి.రాధా కృష్ణా,ఏపియం.ఎ.సుబ్బా రావు, తుమ్మలపల్లి పంచాయతీ సెక్రటరీ జె.ఈశ్వరి కుమారి సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్స్, పంచాయతి సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, గృహ సారథులు,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు చేయిపట్టి నడిపించాలి




(మొదటిపేజీ తరువాయి)

అమలు పురోగతిపై చర్చించిన అనంతరం జిల్లాలో బ్యాంకింగ్‌కు సంబంధించిన కీలక సూచికల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధనలో భాగంగా సెప్టెంబర్ 30 నాటికి ప్రాధాన్య రంగానికి రూ. 12,697 కోట్లు (67 శాతం), ప్రాధాన్యేతర రంగానికి రూ. 36,226 కోట్లు (181 శాతం) రుణాలు పంపిణీ జరిగినట్లు వివరించారు. ఈ రంగాల్లో విభాగాల వారీగా రుణాల పంపిణీ లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమగ్ర కార్యాచరణతో చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఎంఎస్ఎంఈ రుణాలకు సంబంధించి 73 శాతం పంపిణీ పూర్తయినందున.. స్టాండప్ ఇండియా వంటి ముఖ్య పథకాలను సద్వినియోగం చేసుకునేలా యువతను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక డ్రైవ్ చేపట్టి.. దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయడం ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చన్నారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు అమలుచేస్తున్నాయని.. అవి పూర్తిస్థాయిలో వారికి చేరేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని.. ఇదే తరహాలో పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్న రైతులు కేసీసీ రుణాలు కూడా పొందేలా చూడాలని స్పష్టం చేశారు. ఇందుకు క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారులు, బ్యాంకుల మేనేజర్లు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక జగనన్న తోడు, ఏపీ టిడ్కో తదితర పథకాలకు సంబంధించిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించి.. గడువులోగా రుణ మంజూరు జరిగేలా చూడాలన్నారు. రైతు భరోసా కేంద్రాలతో మ్యాప్ చేసిన బ్యాంక్ బ్రాంచులు బిజినెస్ కరస్పాండెంట్లు/బ్యాంకు మిత్రాల ద్వారా రైతులకు అవసరమైన బ్యాంకింగ్ సేవలు అందేలా చూడాలన్నారు. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ద్వారా సుస్థిర, సమతుల్య ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని.. తద్వారా ఆర్థిక అసమానతలు, పేదరికం తగ్గుతుందని వివరిస్తూ ఇందుకు సంబంధించిన లక్ష్యాల సాధనకు ఆర్థిక అక్షరాస్యత ప్రాజెక్టు కార్యక్రమాలను పటిష్టంగా అమలుచేయాలని సూచించారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కింద చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సమావేశంలో ఆర్‌బీఐ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్, కెనరా బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్-కర్నూలు భాగస్వామ్యంతో రూపొందించిన సమాచార కరదీపికను కలెక్టర్ డిల్లీరావు.. బ్యాంకుల ఉన్నతాధికారులు, లీడ్ బ్యాంకు ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం ఎం.జెడ్.రహ్మాన్, డీసీసీ కన్వీనర్ ఎం.శ్రీధర్, నాబార్డు డీడీఎం ఎం.చౌసాల్కర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, పరిశ్రమల అధికారి సుధాకర్, ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు తదితరులు హాజరయ్యారు.

# చిన్న చిన్న మార్పులతో ట్రాఫిక్‌ను నిరోధించవచ్చు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** చిన్న చిన్న మార్పులతో ట్రాఫిక్ ను కొంత వరకు నిరోధించవచ్చని ఈస్ట్ జోన్ డిప్యూటి పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని అన్నారు. ఆయన స్వయంగా బుధవారం బెంజ్ సర్కిల్, పరిసర ప్రాంతాలైన ప్రధాన కూడళ్ళను, బెంజ్ సర్కిల్, బందర్ రోడ్, ఏలూరు రోడ్, నేషనల్ హైవే పై సిగ్నల్స్ లను పరిశీలించి అధికారులకు, సిబ్బంది తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ సందర్భంగా డిప్యూటి పోలీస్ కమిషనర్ విశాల్ గున్ని, ఐ.పి.ఎస్. మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యలను ఎలా నివారించాలనే దాని పై ట్రాఫిక్ ను పరిశీలన కు బెంజ్ సర్కిల్, పరిసర ప్రాంతాలైన ప్రధాన కూడళ్ళను పరిశీలించడం జరిగింది. విజయవాడ అవుటర్ రింగ్ రోడ్డు ఇంకా పూర్తి కాలేదు, అవుటర్ రింగ్ రోడ్డు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది, ఎక్కువగా ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రదేశాలను, రోడ్డు అక్రమణలను గుర్తించడం జరుగుతుంది. చిన్న చిన్న మార్పులు చేసి ఎలా ట్రాఫిక్‌ను కొంత వరకు నిరోధించవచ్చో... క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతుంది. అందరి అధికారులతో కలసి ట్రాఫిక్ సమస్యపై చర్చించి వారి సలహాలను తీసుకోవడం జరుగుతుంది. ప్రజలు, వాహనదారులు కూడా సహకరించాలి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ లను తప్పకుండా పాటించాలి. పబ్లిక్, పోలీస్ ల ఇద్దరి సహకారంతోనే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏ.డి.సి.పి. డి.ప్రసాద్, సెంట్రల్ ఏ.సి.పి. భాస్కరరావు, 2వ ట్రాఫిక్ ఏ.సి.పి. జె.వెంకట నారాయణ సౌత్ ఏ.సి.పి. డా.బి.రవికిరణ్, ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పట్టణాభివృద్ధిలో రాజీ లేదు





**జగ్గయ్యపేట :నవంబర్ 22 మేజర్ న్యూస్ :** పట్టణాభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని ప్రభుత్వవిప్, శాసన సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణాభివృద్ధి విషయంలో అందరూ భాగస్వాములవ్వాలని అన్నారు. ఊర చెరువు సుందరీకరించడం వల్ల రైతులకు నష్టం ఉండబోదని అన్నారు. కొంతమంది కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం 350 ఎకరాలు చెరువు కింద సాగులో ఉందని తెలిపారు. అయితే చెరువులో అదనంగా లోతు తీయడం వల్ల వెయ్యి ఎకరాలకు సరిపడా నీరు పుష్కలంగా ఉందన్నారు. గంద్రాయి దాములూరు వద్ద డ్రాఫ్ట్ వద్ద ఒక టీయంసీ నీటిని విడుదల చేశామని చెప్పారు. పట్టణంలో రూ. 75 లక్షలతో షాదీఖానా ఏర్పాటు చేస్తున్నామని ఉదయభాను తెలిపారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కౌన్సిల్ సభ్యులతో కలసి కేక్ చేసి అభినందనలు తెలిపారు.

## భవిష్యత్ ష్యూరిటీ - ఇది బాబు గ్యారంటీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్:** మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో 3, 4 బూతులలో జరిగిన "భవిష్యత్ ష్యూరిటీ - ఇది బాబు గ్యారంటీ " కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ పాల్గొని పధకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశాన్ని గెలిపిస్తే మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని, ఆర్.టి.సి. బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చునన్నారు. యువతకు నెలకు 3000/- రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. బి.సి. లకు ప్రత్యేక చట్టాలు అమలుచేస్తామన్నారు. ఇంటిటికి మంచినీటి పథకం ద్వారా ప్రతి ఇంటికి రక్షిత త్రాగునీరు కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు కూడా ఎన్నికలు ఎప్పుడు వస్తాయా తెలుగుదేశానికి ఎప్పుడు ఓటు వేద్దామా అనే భావనలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లంకే హరి కృష్ణ, శేరు భార్గవ్, బొమ్మిడి నాగరాజు, వంకా కాశీ, తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వ్యాఖ్యలు దారుణం



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు బెయిల్ ఇచ్చి హైకోర్టు పరిధి దాటిందన్న అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వ్యాఖ్యలు దారుణం అని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ అన్నారు. బుధవారం మచిలీపట్నం సిడింబి అగ్రహారంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లేరు సత్యనారాయణ లు మాట్లాడుతూ చంద్రబాబు కు బెయిల్ రావడాన్ని వైసీపీ నేతలు సహించలేకపోతున్నారన్నారు. బెయిల్ ఇచ్చి హైకోర్టు పరిధి దాటిందన్న పొన్నవోలు వ్యాఖ్యలు దారుణం అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన నారా చంద్రబాబు నాయుడు మీద చిల్లర కేసులు పెడుతున్నారు. మద్యం డిసలరీలు కేటాయింపులలో అక్రమాలు అంట! రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ తెలుసు ఈరోజు జగన్మోహన్ రెడ్డి మద్యం మీద ఎన్ని వేల కోట్లు పోగేస్తున్నాడో, నాసిరకం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఉచిత ఇసుక పాలసీ తెచ్చిన నారా చంద్రబాబు నాయుడు మీద ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని కేసు పెట్టారు. ఇసుక మీద అడ్డగోలుగా దోచుకుంటుంది ఎవరో అందరికీ తెలుసు టిడిపి ఉన్నప్పుడు ట్రాక్టర్ ఇసుక 2000 రూపాయలు ఉంటే ఈరోజు అది 8వేల రూపాయలకు పెరిగిందన్నారు.

## సత్యమ్మ తల్లి దేవస్థానంలో పూజ సామాగ్రి వేలం పాట



**నందిగామ, నవంబర్ 22, మేజర్ న్యూస్:** మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగ ణంలో బుధవారం ఆలయం వద్ద కొబ్బరికాయలు నిమ్మకాయలు పూజా ద్రవ్యాలు అమ్ముకుని హక్కు కుటెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు, దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా విజయవాడ రామానగర్ రూపా బాయ మ్మ ట్రస్ట్ ఈవో.పి. మోహన్ రావు పర్యవేక్షణలో జరిగిన బహిరంగ వేలంలో ఆదూరి ప్రసాద్, దారెల్లి ప్రసాద్, గరికపాటి శ్రీనివాసరావు, అద్దంకి చందులు డిపాజిట్ కట్టిపాటలో పాల్గొన్నారు. ఏడాది కాలపరిమితికి జరిగిన కొబ్బరికా యలు నిమ్మకాయలు పూజా ద్రవ్యాలు అమ్ముకునే హక్కు బహిరంగ వేలంలో రూ. 7లక్షలకు ఆదూరి ప్రసాద్ పాట దక్కించుకున్నాడు, గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఒక లక్ష, 56వేల రూపాయలు అధికంగా ఆదాయం వచ్చిందని ఇన్చార్జి ఈవో ఫణి కుమార్ తెలిపారు, ఈ బహిరంగ వేలంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆలోకం శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు ఐల పోగు అచ్చయ్య, గ్రామ నాయకుడు,ఐల పోగు రాంబాబు ఆలయ ఏవో బొగ్గవరపు రవీంద్ర, అర్చకులు నందిగామ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ట్రాఫిక్ ఎస్ఐగా ఆర్ ప్రసాదరావు



**గన్నవరం, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ గా బుధవారం ఆర్ ప్రసాదరావు పదవి బాధ్యతలు చేపట్టారు. గన్నవరం ట్రాఫిక్ ఎస్ఐ గా పనిచేసిన హనుమంతరావు బదిలీపై పెడన స్టేషన్‌కు వెళ్ళగా, ఆర్ ప్రసాదరావు గన్నవరం బదిలీపై వచ్చారు.


జగ్గయ్యపేట పురపాలక సంఘం - ఎన్టీఆర్ జిల్లా,

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండర్ నోటిసు

Roc.No.1234/2023/E1/15th FC/GGMP Grant/GF, Dt: 22.11.2023

జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిదిలో 15th FC, GGMP Grant, సాధారణ నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైనలు, పార్క్ నందు లైటింగ్ పెయింటింగ్, ట్రాక్టర్ సరఫరా, కాంపౌండ్ వాల్ మరియు బోర్స్ షిఫ్టింగ్ మొదలైన 24 పనులకు రు|| 67.93 లతో సంబంధించిన ఇ-ప్రొక్యూరుమెంటు టెండర్లను తేది: 23.11.2023 తేది నుండి తేది.29.11.2023 వరకు https://tender.apeprocurement.gov.in/ ద్వారా దాఖలు చేసుకోనవలసినదిగా తెలియజేయడమైనది.

Sd/-Commissioner,
Jaggayyapet Municipality.


## ఎస్7 ఎఫ్ఐఎం సైబర్‌నైఫ్ రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్‌ను ప్రవేశ పెట్టిన అపోలో క్యాన్సర్ సెంటర్లు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆరోగ్య సంరక్షణలో మరో కొత్త శకానికి నాంది పలుకుతూ, అపోలో క్యాన్సర్ సెంటర్, చెన్నై దక్షిణాసియాలో మొట్టమొదటి సైబర్‌నైఫ్ ఎస్7 ఎఫ్ఐఎం రోబోటిక్ రేడియో సర్జరీ సిస్టమ్‌ని పరిచయం చేసింది. ఇందులో భాగంగా క్యాన్సర్, క్యాన్సర్ కాని కణితులకు ఖచ్చితమైన చికిత్సా విధానాన్ని అందిస్తోంది. సైబర్‌నైఫ్ సిస్టమ్ ప్రవేశం క్యాన్సర్ సంరక్షణ, టెక్నాలజీలో ఒక గొప్ప క్షణాన్ని సూచిస్తుంది. దక్షిణాసియాలో ఈ అద్భుతమైన టెక్నాలజీని ప్రవేశపెట్టిన మొట్టమొదటి సంస్థ అపోలో క్యాన్సర్ సెంటర్ అవడం ద్వారా, ఇది కొత్త మైలురాయిని చేరుకుంది.

## ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాతో అమెజాన్ ఇండియా ఒప్పందం

**విజయవాడ మేజర్ న్యూస్ :** అంతర్గత జలమార్గాల ద్వారా కస్టమర్ ప్యాకేజీల రవాణాకు నాంది పలికేలా అమెజాన్ ఇండియా, పోర్ట్‌లు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. దీనితో భారతదేశంలో తన రవాణా విధానాన్ని బలోపేతం చేయడంలో తన దీర్ఘకాలిక నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఇన్‌ల్యాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్‌ను ఉపయోగించిన దేశంలోనే మొట్టమొదటి ఇ-కామర్స్ కంపెనీగా అమెజాన్ ఇండియా అవతరించింది. ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాతో సహకారం అనేది అంతర్గత జలమార్గాలను సరసమైన, స్థిరమైన రవాణా మార్గంగా ఎక్కువగా ఉపయోగించాలనే ప్రధాన మంత్రి దృష్టి కోణానికి అనుగుణంగా ఉంది.

## రేషన్ పంపిణీ వాహనాలపై ప్రధాని ఫోటోలు పెట్టాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న రేషన్ పంపిణీ వాహనాలపై భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోలను పెట్టాలని విజ్ఞప్తి చేస్తూ భారతీయ జనతా యువమోర్చా కృష్ణాజిల్లా అధ్యక్షులు నాగలింగం అయోధ్య రామచంద్రరావు నేతృత్వంలో కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ కి వినపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జోనల్ ఇంచార్జ్ అనపర్తి వెంకటేష్, బిజెపి కృష్ణాజిల్లా ఇన్చార్జ్ కపర్తి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పాల రామాంజనేయులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు, గాయత్రి మాదిరెడ్డి వెంకట సతీష్, కొత్త కిరణ్, వీరమల్లు అభినందననగేష్ బాబు, ఈశ్వర్ పెద్ద సింగ్, శ్రీనివాస్ రావు, హరికృష్ణ బొర్రా రాధా, అమ్మాజీ, వై వి ఆర్ పాండురంగారావు, వేర్ల కృష్ణ, స్వర్ణ మహదేవ మూర్తి బిజెపి నాయకులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్‌కు సన్మానం



**నందిగామ, నంబర్ 22, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ గంట రామారావుకు నందిగామ బార్ అసోసియేషన్ కు చేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి రూ 20/-వెల్ఫేర్ స్టాంపు గూర్చి వివరించి నారు. 35 సంవత్సరాలు దాటి వెల్ఫేర్ లేని న్యాయవాదులకు వెల్ఫేర్ కల్పించడానికి కమిటీ ఏర్పాటు చేస్తున్నారని అదేవిధంగా రూ 20 వెల్ఫేర్ స్టాంపును రద్దు చేయడం గురించి గవర్నమెంట్ కు పంపినట్లు తెలియజేసినారు వారసోసియేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ గంటా రామారావుని ఘనంగా శాలువా, పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు సెక్రటరీ పి ప్రకాష్ వైస్ ప్రెసిడెంట్ బి భాస్కరరావు దాదాసాహెబ్ మట్ట ప్రసాద్, బొందలపాటి రామకృష్ణ, మన్యం నారాయణరావు, ఎక్కిరాల హనుమంతరావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



### కుల గణన సర్వే కార్యక్రమంపై శిక్షణ


నందిగామ, నవంబర్ 23, మేజర్ న్యూస్: పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో బుధవారం ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకముగా చేపట్టబోవు "కుల గణన సర్వే " కార్యక్రమముపై శిక్షణ నిర్వహించారు. ఈ కుల గణన సర్వే నవంబర్ 27 నుండి వారం రోజుల పాటు సర్వే నిర్వహించడంతో పాటు కుల గణన సర్వే మొబైల్ యాప్ ద్వారా పట్టణములోని అన్ని సచివాలయ పరిధిలో క్లస్టర్ల వారిగా సర్వే నిర్వహించడంతో పాటు సూపర్ వైజర్ల పర్యవేక్షణలో జరుగుతుంది. కుల గణన కార్యక్రమము సచివాలయ సిబ్బంది ద్వారా అత్యంత పారదర్శకంగా, జవాబుదారితనంతో నిర్వహించాలని తెలిపారు. ప్రజల యొక్క ఆర్థిక, సామాజిక స్థితిగతులు, జీవన ప్రమాణాలు తెలుసుకోవడానికి మాత్రమే కుల గణన కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కుల గణన సర్వే లో 18 సంవత్సరములు పైబడి వారి నుండి, వారితో పాటు సచివాలయ సిబ్బంది కూడా ఈకేవైసి తప్పకుండ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ అసిస్టెంట్ ఫణి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### కమిషనర్‌ను అభినందించిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నందిగామ, నవంబర్ 22, మేజర్ న్యూస్: పట్టణంలోని 1 వ వార్డు కుమ్మరి బజార్ లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునిసిపల్ సాధారణ నిధులు రూ.15.31 లక్షల అంచనా వ్యయంతో పలు సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.నందిగామ పట్టణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నాం,ప్రాధాన్యత క్రమంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడుతున్నాం.ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో పట్టణంలో ఇప్పటికే రూ.15 కోట్లతో డ్రైనేజీల నిర్మాణాలను పూర్తి చేసాం.. వార్డుల్లో పెద్ద ఎత్తున సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నాం అన్నారు.నందిగామ పట్టణంలో ప్రధాన రోడ్ల విస్తరణతో పాటు.. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం అన్నారు.గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం నిత్యం వార్డులో తిరుగుతూ డ్రైనేజీల పారుదల, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న కమిషనర్ డాక్టర్ జయరాం ను అభినందించారు.సిసి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జయరాం, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### తంగిరాల ప్రభాకర్ రావు విగ్రహం ముసుగు చుట్టి క్రింద పెట్టారు




నందిగామ, నవంబర్ 22, మేజర్ న్యూస్: పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకర్ రావు విగ్రహాన్ని అగౌరవపరచడంగా ఉంచారని నియోజకవర్గ టిడిపి ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు మర్కపుడి వరకుమార్ అన్నారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ దళితులు అంటే పార్టీలకు, కులాలకు, మతాలకు, అతీతంగా నందిగామ నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ అభిమానించే నాయకుడు అటువంటి మహానేతను అత్యంత దయనీయ స్థితిలో కిందపడేసి ముసుకు తొడిగి పక్కకు నెట్టేశారు.అన్ని విగ్రహాలు గాంధీ సెంటర్లో నిర్మించి తంగిరాల ప్రభాకర్ విగ్రహం మాత్రం ఇలాంటి దుస్థితి కల్పించినందుకు నందిగామ నియోజకవర్గంలో ఉన్న దళిత నాయకులు,దళిత మేధావులు అని చెప్పుకునే వారు దీనికి ఏమి సమాధానం చెప్తారు అని వరకుమార్ ప్రశ్నించారు.

# నువ్వు నేను చూసుకుందాం అంటే దేనికైనా రెడీ

**దేవినేని ఉమాకు ఎమ్మెల్యే వసంత మాస్ వార్నింగ్**

**మీడియా సోదరులే న్యాయ నిర్ణేతలు**

**ఆరోపణలపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బహిరంగ సవాల్**



జి.కొండూరు మేజర్ న్యూస్ : నందిగామ మండలం ఐతవరంలో మా సొంత మనిషి గణేష్ మునేరులో నీటిలో మునిగిన ప్రమాదంలో చనిపోతే నేను మా కుటుంబ సభ్యులు ఎంతో బాధపడ్డాం.దీన్ని కూడా రాజకీయం కోసం వాడుకున్నాడు దేవినేని ఉమ.ఆ గోతులు ఇసుక అక్రమ రవాణా కోసం దేవినేని ఉమ హయాంలో తవ్వినవే.దివంగత నేత వైఎస్సార్ హయాంలో కోటి ఇటుకల పథకం పెట్టి నిరుపేదలకు, ప్రజల బహిరంగ ప్రయోజనాల కోసం ఉచితంగా ఇటుకలు ఇచ్చాను.నేను దేవాలయాలకు, చర్చిలకు, ప్రార్థన మందిరాలకు విరాళాలు ఇస్తా. నీకు చేతనైతే నువ్వు కూడా ఇవ్వు. అసలు నీ దరిద్రపు మొహం ఏనాడైనా ఎవరికైనా విరాళాలు ఇచ్చిందా?దేవినేని ఉమా అనే వాడు మలపత్రాష్టుడు, నికృష్టపు వెదవ. విటీపీఎస్ బూడిద విషయంలో కూడా వీడు అన్నీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు. ఎన్టీటీపీఎస్ బూడిద బయటకు వెళ్ళాలి. విద్యుత్ నిత్యావసరం. కేంద్ర ప్రభుత్వ విధి విధానాల మేరకు బూడిదను బ్రిక్స్, సిమెంట్ కంపెనీలకు, జాతీయ రహదారుల నిర్మాణాలకు తరలిస్తున్నారు. లోకల్ ట్రాన్స్ పోర్టర్ కోయ వెంకట్రావు నా దగ్గరకు వస్తే నేను కూడా వారికి ప్రాధాన్యత ఇవ్వాలని విటీపీఎస్ వారిని కోరాను. దీన్ని కూడా నాకు అపాదించి దుష్ప్రచారం చేస్తున్నాడు దేవినేని ఉమా. పగలు టీడీపీతో రాత్రి వైసీపీతో సంసారం చేస్తాడు దేవినేని ఉమా. డబ్బుల కోసం చీకటి ఒప్పందాలు బాగానే చేస్తాడు. దేవినేని ఉమా చేసేవన్నీ లోపాయికారి ఒప్పందాలే. చేసేవన్నీ చేస్తాడు. పైకి మాత్రం ఆరోపణలు చేస్తుంటాడు. వీడంత దగుల్బాజీ మరొకడు లేడు.ఎప్పుడో దశాబ్దాల కాలంనాటి ఇంటిని పడవేసి, వయసు మీద పడుతున్న నా తలిదండ్రుల సౌకర్యార్థం కొత్త ఇంటిని కట్టుకునే క్రమంలో నేను నా తండ్రి కొంతకాలం స్పిన్నింగ్ మిల్ లో గెస్ట్ హౌస్ దగ్గర ఉన్నారు. ఎప్పుడైనా ఐతవరం సొసైటీలో పనుల కోసం వస్తే ఇల్లు పునర్నిర్మాణంలో ఉంది కాబట్టి సొసైటీలో ఒకటి, రెండు రోజులు వున్నారు. ఇదికూడా నికృష్ట దేవినేని ఉమా రాజకీయాల కోసం నేను మా నాన్నగారిని తరిమేశానని తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఉమా గాడి అంత పనికిమాలిన వాడు ఎవడైనా ఉన్నాడా.?నా సోదరులు పత్రికా విలేకరుల సాక్షిగా మీ అందరి ముందు దేవినేని ఉమాకు ఛాలెంజ్ చేస్తున్నా. నేను నా ముగ్గురు అక్కలను తీసుకుని వస్తా. ఉమా గాడి సోదరీమణులను కూడా తీసుకొని రమ్మనండి. మీడియా సోదరులే న్యాయ నిర్ణేతలు. మా ముగ్గురి అక్కల ఆస్తులను నేను కొట్టేసినట్లు వాడు దేవినేని ఉమా గాడు చేస్తున్న ప్రచారంలో నిజం ఎంతో బహిరంగంగానే తేల్చుకుందాం. దేవినేని ఉమా తమ్ముడు పిల్లల సొంత ఫంక్షన్ పంచెల బహుకరణకు కూడా వెళ్ళలేదు. కానీ ఆ ఫంక్షన్ కు నేను వెళ్ళాను. వీడు ఉమా గాడు కాలం కలిసి వచ్చి రమణ చనిపోయి ఎమ్మెల్యే అయ్యాడు. కనీసం రమణ కూతురు పెళ్ళి అమెరికాలో జరిగితే కనీసం ఇక్కడ రిసెప్షన్ కూడా ఏర్పాటు చేయలేదు. కనీసం రమణ అభిమానుల కోసమైన సరే ఇక్కడ వారి బిడ్డల ఫంక్షన్ ఏ ఒక్కటి నిర్వహించలేదు. దేవినేని ఉమా తండ్రి చనిపోయిన తరువాత కూడా క్రతువు నిర్వహించిన వాళ్లకు, దినం కార్డులు పంచిన వాళ్లకు, పాలు, పెరుగు బకెట్లకు కూడా డబ్బులు ఇవ్వలేని కక్కుర్తి వెధవ. వీడికి సిగ్గు, శరం, చీము నెత్తురు లేదు. నువ్వు ఒకటి మాట్లాడితే నేను వంద మాట్లాడతా. నువ్వేం మాట్లాడకపోతే నేనేం మాట్లాడను. నువ్వు రాజకీయాలు మాట్లాడితే నేను రాజకీయాలే మాట్లాడతా. నువ్వు కుటుంబ వ్యవహారాలు, ఏది బడితే అది, అబద్ధాలు మాట్లాడితే 'అరే నా కొడకా' నువ్వు ఏమైపోతావో కూడా నాకు తెలియదు. ఇబ్రహీంపట్నం దగ్గర నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు లాంచీ ప్రమాదం జరిగి కృష్ణానదిలో మునిగి ఎంతో మంది చనిపోతే నువ్వేం చేసావురా దేవినేని ఉమా..? దీనికి నువ్వు సమాధానం చెప్పు..? వీడు అడిగే బోడి ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాలంట..?కొటికలపూడికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తికి ఎన్నికల అప్పుడు డబ్బులు తీసుకుని దేవినేని ఉమా మోసం చేశాడు.

కోట వీరబాబు, మాగంటి బాబు పేరుతో ఎన్నికల సమయంలో వారి ఖాతాల్లో కోట్లాది రూపాయల డబ్బులు వేసి తెల్లవారేసరికి డ్రా చేసింది నిజమా కాదా? ఆ ఒక్కరోజే డబ్బులు ఎందుకు వచ్చి, ఆ ఒక్కరోజే ఎందుకు డ్రా చేశారు. దీనికి సమాధానం చెప్పు. దేవినేని ఉమాకు లాగా నేను చిల్లర పనులు చేయను. నాదంతా రహదారి. నేనెప్పుడైనా సరే ప్రజాల్లోనే తేల్చుకుంటా. నేను 2019లో మైలవరం నియోజకవర్గంలో తొలిసారిగా పోటీ చేశారు. నాకోసం పనిచేసిన నాయకుల కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో నా సాయి శక్తుల అన్ని వనరులు సమకూర్చి వారి గెలుపు కోసం కూడా కృషి చేశాను. దేవినేని ఉమా నువ్వు నిజంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకుల కోసం ఏమైనా చేశావా? ఏనాడైనా గ్రామ, మండల స్థాయి నాయకుల కోసం ఆలోచించావా?నాలుక చేసిన తప్పుకు వీపుకు వాసిపోద్ది. ఇది దేవినేని ఉమా గుర్తించాలి. నేను ముందు ఏమి అనను. నువ్వు ఒకటి అంటే నేను పది అంటా. ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిది. మా వైఎస్సార్ నాయకులంతా మాట్లాడితే ఉమా గాడి చెవులు పగలిపోతాయ్.

### అంగరంగ వైభవంగా ప్రారంభమైన చిలకలపూడి పాండురంగ స్వామి ఉత్సవాలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : తొలిరోజు వైసీపీ యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ మేళతాళాలతో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పట్టువస్త్రాలు సమర్పించిన తర్వాత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### జనసేన కార్యాలయ ప్రారంభోత్సవంలో సౌమ్య



నందిగామ, నవంబర్ 22, మేజర్ న్యూస్ : పట్టణంలోని గీతా మందిర్ రోడ్డులో బుధవారం జనసేన నూతన కార్యాలయం ప్రారంభించారు. స్థానిక జనసేన తెదేపా నేతలతో కలిసి నూతన జనసేన పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించి నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, జనసేన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అర్బీయస్కే శిబిరంలో పిల్లలకు ఆటల పోటీలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం కేంద్రంలో చికిత్స తీసుకుంటున్న ప్రత్యేక అవసరాలు/విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులను ప్రోత్సాహించుటకై మచిలీపట్నం సర్వజనాసుపత్రిలో గల అర్బీయస్కే శిబిరంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి గెలిచినవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలచే అర్బీయస్కే వైద్యాధికారి డా. సోనియా నారాయణ్ కేకు కోయించి వారిని ఉత్సాహపరిచారు. ఈ శిబిరంలో అందించు సేవల గురించి తల్లిదండ్రులకు వివరించి, ఈ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు డా. శ్రీజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజాక్షేత్రంలో జనసేన - టీడీపీ



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జనసేన టీడీపీ నేతలు సమన్వయంతో పని చేస్తామని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, 27వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ నాగరాము తెలిపారు. రాబోయే రోజుల్లో రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని అన్నారు. జనసేన టీడీపీ శ్రేణులు కలిసికట్టుగా పట్టణ మండల స్థాయిలో ప్రజాక్షేత్రంలో చురుగ్గా కదులుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తు గ్యారెంటీ కొరకు చంద్రబాబు కళ్యాణ్ బాబును ఆశీర్వదించాలని ప్రజలకు వివరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్నెంరెడ్డి వనవెంకట ప్రసాద్, గడ్డం రఘురాం, మాగంటి సురేష్, గడ్డం శివ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

## ట్రాఫిక్ డిపార్ట్మెంట్‌తో సమీక్ష సమావేశం



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, బుధవారం సాయంత్రం ట్రాఫిక్ డిపార్ట్మెంట్ తో విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో తమ చాంబర్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రద్దీగా ఉన్న పలు ప్రాంతాలను గుర్తించి, ప్రయాణికుల సౌకర్యార్థం ట్రాఫిక్ ని తగ్గించి ప్రమాదాలకు నివారణగా తగు చర్యలకు సుచాలను చేశారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎల్లప్పుడు రోడ్డు ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలైన తీసుకోటానికి సిద్ధంగా ఉంటుందని, ప్రజల శ్రేయస్సు ప్రధానం అని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు, సదుపాయాలు, చర్యలు తీసుకోటానికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ తో పాటు ఏ.డి.సి.పి (ట్రాఫిక్) ప్రసాద్, ఏసిపి (ట్రాఫిక్) వెంకటనారాయణ, ఏసీపీ (సౌత్) రవి కిరణ్, ఏసిపి (సెంట్రల్) భాస్కర్, కృష్ణలంక సీఐ ఎంవీ దుర్గారావు, డిప్యూటీ సిటీ ప్లానెర్ జూబిన్ సిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పర్క్స్) ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి వారికి ఆరట్ ఉత్సవం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అయ్యప్ప స్వామి వారికి ఆరట్ ఉత్సవాన్ని మణికంఠ పీటం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. నాగమణికంఠ పీటం నిర్వాహకులు గురుస్వామి పుట్ట శ్రీను ఆద్వర్యంలో బుధవారం పీటం వద్ద నుండి అయ్యప్ప భక్తులు కోయ వేషాలు వేసుకుంటూ రంగులు చల్లుకుని తీన్‌మార్ డప్పులకు అనుగుణంగా నృత్యాలు చేసుకుంటూ గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్ళి అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రధాన రహదారిలో ఆరట్ ఉత్సవం కేరళలో జరిగే మాదిరిగా నిర్వహించారు. 18 సంవత్సరాలు మాల ధరించి భక్తులు ప్రత్యేక వాహనాలపైన గుర్రం, ఒంటెల పైన ఊరేగింపు నిర్వహించారు. అవనిగడ్డలో 22 సంవత్సరాల క్రితం ఈ ఆరట్ ఉత్సవాన్ని నిర్వహించగా, పుట్ట శ్రీను గురుస్వామి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాల ధరించి భక్తులతో పాటు, గురుస్వాములు, కన్యస్వాములు, అయ్యప్ప భక్తులు, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, శివ, భవాని, వెంకటేశ్వర తో మాల ధరించి భక్తులు కొత్త పేట వద్ద గల కృష్ణానది వరకు అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా వెళ్ళి కృష్ణానదిలో పంచామృతాభిషేకాలతో స్వామి వారికి అభిషేకించి మండల నలుమూలల నుండి వచ్చిన భక్తులు నాగ మణికంఠ పీటం వద్ద సద్ది తీసుకోవడంతో మొత్తం మీద అయ్యప్ప శరణుఘోషతో అవనిగడ్డ దద్దరిల్లింది.

# ప్రాజెక్టులో నీళ్ళు లేకుండా నీటి సరఫరా ఎలా సాధ్యం..?

## మాజీ మంత్రి ఉమాకు ఎమ్మెల్యే వసంత సూటి ప్రశ్న




**రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీళ్ళు లేకుండా సాగునీటికి ఎక్కడ మంచినీళ్ళు తెచ్చి ఇవ్వాలని మైలవరం శాసన సభ్యులు వెంకట కృష్ణ ప్రసాద్ ఎద్దేవా చేశారు. రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామంలో రూ. 21.80లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని రూ. 20.80లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనాన్ని శాసన సభ్యులు కృష్ణ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారంటూ ఉమా ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉమా మంత్రిగా ఉన్నప్పుడు వరి పంటలు సోమరిపోతు పంట అంటూ వ్యాఖ్యానించి నీళ్ళు ఇవ్వలేమని ప్రకటించిన ఆయన ఆ మాటలు గుర్తుకు లేవా అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రంగాపురంగ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి 60 లక్షల రూపాయాలను నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నాయకులందరూ సమన్వయంతో ఈ నిధులు ప్రజలకు మౌలిక వసతులు కల్పించటానికి సద్వినియోగం చేయాలని సూచించారు. పనులు కూడా నెల వ్యవధిలోనే పూర్తిచేయాలని ఆదేశించారు. తను చేసింది చెబుతానన్నారు. రంగాపురంగ్రామంలో ప్రజలకు సంక్షేమ పథకాలు నిమిత్తం రూ. 39కోట్లు ను ఇప్పటి వరకు చెల్లించినట్లు వెల్లడించారు. దేవినేని ఉమా అనే సన్నాసికి దమ్ముంటే ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న పదేళ్ళలో ప్రజలకు ఎం చేశాడో బహిరంగంగా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, రంగాపురం వైఎస్సార్‌సీపీ నాయకులు ఓగ్గు జమలారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, రెడ్డిగూడెం పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బొలగాని తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# దివిసీమలో అప్పీలేట్ అధికారుల పేర్లు మాత్రం మారవు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు తెలుసుకోవాలంటే అవనిగడ్డలోని ప్రభుత్వ కార్యాలయాలల్లో మాత్రం బదిలీ అయిన అధికారుల పేర్లే దర్శనం ఇస్తూ ఉంటాయి. సహాయ సాంఘీక సంక్షేమ అధికారి కార్యాలయం వద్ద సమాచార హక్కు చట్టం 2005 అప్పీలేట్ అధికారి పేరు కె సరస్వతి, ఉపసంచాలకులు సాంఘీక సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా అని బదిలీపై వెళ్ళి 6 నెలలు అయిన బోర్డు పై మాత్రం అధికారులు నేటికి మార్చలేదు. ప్రభుత్వ డిగ్రి కళాశాలలో ప్రిన్సిపాల్ డా॥ ఇల్లా రవి బదిలీపై వెళ్ళి 2 సంవత్సరాలు గడిచినప్పటికి నేటికి ఇల్లా రవి పేరు మాత్రమే దర్శనం ఇస్తూ ఉంటుంది. ఇదే విధంగా అవనిగడ్డ మండలంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద బదిలీపై వెళ్ళిన అధికారుల పేర్లు మాత్రమే దర్శనం ఇస్తూ ఉంటాయి. సమాచార హక్కు చట్టం 2005కు మండలంలోని అధికారులు ఏ విధంగా తూట్లు పొడుస్తున్నారో అర్ధం చేసుకోవచ్చు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు అప్పీలేట్ అధికారులు పేర్లను సూచించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## స్వామి వారికి నక్షత్ర దిపోత్సవం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వెంకటేశ్వర స్వామి వారికి నక్షత్ర దిపోత్సవం నిర్వహించారు. మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో వేంచ్చేసి ఉన్న వెంకటేశ్వర స్వామి వారికి కార్తీక మాసం పురస్కరించుకుని బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు, పంచామృతగోక్షీర అభిషేకాలు, వేద మంత్రోఛ్చారణల నడుమ ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం వెండి అభరనాలతో, పూలదండలతో స్వామి వారిని విశేషంగా అలంకరించి రాత్రి ఆలయంలో నక్షత్ర దిపోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీపోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

# పంట పొలాలు నేలపాలౌతున్నాయి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమలోని పంట పోలాలు నేల పాలౌతున్నాయి. వరుణ దేవుడు అవసరం అయిన సమయంలో కురవకపోవడం, అవసరం లేని సమయంలో పంట చేతికి వచ్చే తరుణంలో కురవడంతో పంట పోలాలు నేల పాలౌతున్నాయి. గత రెండు రోజుల నుండి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి చెదురుమొదురు వర్షాలు పడుతుండటంతో పంట పోలాలు అన్నీ పాలు పోసుకునే దశలో ఉండుట వలన ఈ వర్షాల వలన తప్పులుగా మారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దివిసీమ రైతాంగం అతివృష్టి లేక అనావృష్టికి గురై నష్టపోతూనే ఉన్నారు. సెప్టెంబర్ 4 వ వారం అక్టోబర్ నెలల్లో దివి రైతాంగం కాలువ చివరి భూములకు సాగు నీటి కోసం రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిసలు కష్టపడినప్పటికి ఫలితం శూన్యం అయ్యింది. ప్రస్తుతం పడుతున్న వర్షం ఆ సమయంలో పడి ఉన్నట్లయితే దివి రైతాంగానికి ఎంతో లాభం చేకూరేది. నేడు పడుతున్న వర్షం మాత్రం దివి రైతాంగానికి తీవ్ర నష్టం చూపిస్తుంది.

## వాగ్దేవి కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ ప్రారంభం

**జగ్గయ్యపేట నవంబర్ 22 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పరిసర ప్రాంత విద్యార్థినుల కు పట్టణంలోనే బిఎస్సి నర్సింగ్ కోర్సును చదువుకోటానికి గొప్ప అవకాశాన్ని వాగ్దేవి నర్సింగ్ కళాశాల ద్వారా 2023- 24 సంవత్సరానికి సువర్ణ అవకాశాన్ని కల్పిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ బుస్సా సరితా సురేష్ వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా నియోజకవర్గలో నర్సింగ్ కళాశాల లేక నర్సింగ్ చదవాలనే విద్యార్థినులు అనేక వ్యయ ప్రయాసలకు లక్షలు ఖర్చుచేసి గుంటూరు విజయవాడ పట్టణాల్లో చదువుకోవాల్సిన పరిస్థితి ఉండేదని దీనివలన పేద విద్యార్థినిలు నర్సింగ్ విద్యకు దూరమవుతున్నారని అన్నారు. జగ్గయ్యపేట ప్రాంతం నియోజకవర్గ విద్యార్థులకు నర్సింగ్ విద్య అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం అందించే ఫీజు రియంబర్స్మెంట్‌తో చదువుకునే అవకాశాలు వాగ్దేవి నర్సింగ్ కళాశాల అందించడం జరిగిందని బి.సురేష్ తెలిపారు. ఈ కళాశాలను వ్యవస్థాపకులుగా ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ ఎస్వీ నరసింహారావు ప్రముఖ విద్యావేత్త కే సత్యనారాయణ వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ బుస్సా సురేష్ సంయుక్తంగా ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ వివరించారు. ఈ విద్యా సంవత్సరానికి బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్లు డాక్టర్ వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ వెబ్సైట్ ద్వారా ఎంసెట్ నీట్ పరీక్షలకు హాజరైన వారు అడ్మిషన్లు పొందవచ్చని కరస్పాండెంట్ సురేష్ తెలిపారు.

## దేశానికీ ఆదర్శంగా జగనన్న పాలన

### ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ



**జి కొండూరు, మేజర్ న్యూస్ :** జి.కొండూరు సచివాలయం 1 జి. కొండూరు సచివాలయం - 2 పరిధిలో ఏర్పాటు చేసిన పల్లెకు పోదాం, వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా గ్రామానికి చేకూర్చిన లబ్ది వివరాల బోర్డును ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి విడుదల చెయ్యడం జరిగిందిఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా వైయస్. జగన్మోహన్ రెడ్డి పరి పాలన ఉందని, వైయస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన 6 నెలల కాలంలోనే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి,2.00 లక్షల పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి,ప్రతి 50 ఇళ్లకు గాను ఒక వలంటీర్‌ను ఏర్పాటు చేసి గడప వద్దకే పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి అని, ఆయన్ను మళ్ళీ మనం గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ, జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు లీలా శ్రీనివాస్, మండల సచివాలయ కన్వీనర్ కాజా బ్రహ్మయ్య, జి. కొం డూరు సొసైటీ అధ్యక్షులు వేములకొండ రాంబాబు,కో ఆప్షన్ హుస్సేన్, గ్రామ పార్టీ అధ్యక్షులు వేములకొండ విష్ణు, ఈ ఓపిఆర్డి భారతి,పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వర రావు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తంగిరాల విగ్రహం విషయంలో రాజకీయాలు వద్దు



**నందిగామ, నవంబర్ 22, మేజర్ న్యూస్:** దివంగత ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకర్ రావు విగ్రహం విషయంలో టిడిపి నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని న్యాయవాది అద్దంకి మణిబాబు అన్నారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ నియోజక వర్గంలో అన్ని మతాలకు కులాలకు ప్రాంతాల కు సమచితమైన న్యాయం చేస్తున్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తున్నామన ఎమ్మెల్యే జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ లు గత పాలకుల పాలనలో అన్ని మతాలకు, అన్ని ప్రాంతాలకు, అన్ని కులాలకు ఏ విధమైన సముచిత స్థానం కల్పించారో నందిగామ నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నారు. నందిగామ గాంధీ సెంటర్ను అభివృద్ధి చేస్తుంటే అడ్డుకున్నది ఎవరు, తెలుగుదేశం నాయకులు కాదా, హైకోర్టు కి వెళ్లి అభివృద్ధి జరగకుండా స్టే తెచ్చినవారు తెలుగుదేశం నాయకులు కాదా అని ప్రశ్నించారు.మీరు ఇప్పుడు రాజకీయాలు చేయటం కొరకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకర్ రావు యొక్క విగ్రహాన్ని వాడుకుంటున్నారు. మీరు నిజంగా విగ్రహాన్ని గాంధీ సెంటర్లో పెట్టాలనుకుంటే విగ్రహ కమిటీ సభ్యులు కానీ, స్వర్గీయ ప్రభాకర్ రావు కి కుటుంబ సభ్యులు కానీ మున్సిపాలిటీలో అర్జీ దాఖలు చేసినట్లయితే విగ్రహాన్ని గాంధీ సెంటర్లో పెడతారు, ప్రభాకర్ యొక్క విగ్రహాన్ని గాంధీ సెంటర్లో పెట్టడం ఇష్టం లేక రాజకీయాల కొరకు టిడిపి నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు.

# తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడిగా భవిష్యత్తు గ్యారంటీ



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం జనసేన పార్టీలు ఉమ్మడిగా నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు.బుధవారం అజిత్ సింగ్ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొండా ఉమా విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడిగా నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం వివరములను, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల సంతకాలతో కూడిన బాండ్లను ప్రదర్శిస్తూ,సెంట్రల్ నియోజకవర్గంలో జనసేన, తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని, నియోజకవర్గంలో 95 వేల కుటుంబాలను కలిసి, ఆ కుటుంబాలకు జనసేన, తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాగానే,ప్రతి కుటుంబానికి చేకూరే లబ్దిని బాండ్స్ రూపంలో వివరాలతో సహా, ఏ కుటుంబానికి ఏ స్కీము ద్వారా లబ్ది చేకూరుతుందో తెలియజేస్తున్నామని తెలిపారు.

ఇన్ని సంవత్సరాల చరిత్రలో ఏ రాజకీయ పార్టీ కూడా అధికారంలోకి రాకముందే బాండ్స్ రూపంలో, అధికారంలోకి వచ్చినాక వారికి కలిగే లబ్ధిని వివరించటం జరగలేదని... అధికారంలోకి వచ్చినాక ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించే బాధ్యతను జనసేన తెలుగుదేశం పార్టీ కూటమి తీసుకుంటుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా ప్రజలకు వందలాది వాగ్దానాలు చేసి,అధికారంలోకి వచ్చాక, అనేక కారణాలు చూపి మోసం చేశాడని తెలిపారు. ఎన్నికల ముందు పిల్లలందరికీ అమ్మఒడి పథకం ఇస్తాం అని చెప్పి, ఎన్నికల అనంతరం కుటుంబంలో ఒక్కరికి అది 15000 ఇస్తానని,13000 ఇచ్చి మోసం చేశాడని దుయ్యబట్టారు. ఇద్దరు పిల్లలు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి 15000 చొప్పున 30,000 బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మహాశక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి కుటుంబానికి కూడా మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, చదువు పూర్తయిన పిల్లలకి మూడు వేల రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతిని అందిస్తామని, చదువు పూర్తయి వ్యాపారం చేసుకుంటామన్న, యువతకు సొంత కాళ్లపై నిలబడే విధంగా పది లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన రుణాలను బ్యాంకు ద్వారా అందిస్తామని తెలిపారు.అంతేకాక రాష్ట్రాన్ని అభివృద్ధి పడడంలో పదంలో నడపడమే ధ్యేయంగా పనిచేస్తూ, సంపద సృష్టిస్తూ,ఆ సంపదను పేదలకు పారదర్శకంగా అవినీతి లేని విధంగా అందచేయటమే తెలుగుదేశం పార్టీ,జనసేన కూటమి ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈరోజు రాష్ట్రంలో వైయస్సార్సీపి అంతులేని అవినీతి పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధిలో కుంటుపడిందని, పెట్టుబడులు, పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకి తరలిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ అంటేనే జగన్ పరిపాలనలో అభివృద్ధి లేని ఒకప్పటి బీహార్ రాష్ట్రంగా మారిపోయిందని. వ్యాపారులు, కార్మికులు, చిరు వ్యాపారులు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో తీవ్రంగా దెబ్బతిన్నారని తెలిపారు మరలా ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి సుపరిపాలన అంద చేయటానికి పటిష్టమైన నాయకత్వం అవసరమని తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలో ప్రతి కుటుంబాన్ని కలుస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి బాండ్స్ ఇస్తామని, నిత్యవసర ధరలు పెరగకుండా, ఇంటి పన్నులు పెంచకుండా, కరెంటు చార్జీలు పెంచకుండా, చెత్త పన్నులు పెంచకుండా ఎలా పరిపాలన చేస్తామో, ప్రజలకు వివరిస్తామని తెలిపారు. వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో కరెంట్ చార్జీలు 300 శాతం పెరిగాయని, పేద ప్రజలు ఫ్యాను వేసుకోవాలంటే భయపడే స్థాయికి వచ్చారని తెలిపారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నామని, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణ మోహన్, దాసరి కనకారావు, పైడి శ్రీను, లబ్బా వైకుంఠం, బత్తుల కొండ,పలగాని శివ, నగేష్, తిరుపతి, అమర్నాథ్, గాజుల రవి, రాణి, గౌసియ తదితరులు పాల్గొన్నారు.

# మంచి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి




**నందిగామ, నవంబర్ 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని 7వ వార్డులో సిద్ధార్థ నగర్ సచివాలయం పరిధిలో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమంలో భాగంగా సంక్షేమం, అభివృద్ధి వివరాలను డిస్ ప్లే బోర్డ్ లను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గ్రాఫిక్స్ పరిపాలన చేస్తే.. వైయస్ జగన్ పేదల పక్షాన నిలబడి సామాన్యులకు అండగా పాలన సాగిస్తున్నారు.గత తెలుగుదేశం హయాంలో కేవలం ఒక సామాజిక వర్గానికి పదవులు దక్కేవి.. కానీ నేడు వైయస్ జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉన్నత పదవులతో పాటు గౌరవం లభిస్తుంది.తెలుగుదేశం పార్టీ హయాంలో నందిగామలో ఎమ్మెల్యే ను కలవాలంటే.ఎవరినైనా పెద్ద నాయకుడిని తోడు తీసుకొని వెళ్ళాలి. కానీ నేడు నందిగామలో ఆ పరిస్థితి లేదు.ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని కలవాలంటే ఎవరైనా నేరుగా రావచ్చు.గత చంద్రబాబు ప్రభుత్వంలో పథకాలు కావాలంటే ఇంటిపై జెండా కట్టాలి. తెలుగుదేశం నాయకుల ఇళ్ల చుట్టూ తిరగాలి.. కానీ నేడు జగనన్న పాలనలో నేరుగా మీ ఇంటికే వాలంటీర్లు వచ్చి అన్ని సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి, నేరుగా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు.గత చంద్రబాబు ప్రభుత్వంలో మాదిరిగా మధ్యవర్తులు, దళారులు, బ్రోకర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు నేటి పరిపాలనలో లేరు..జగనన్న పాలనకు చంద్రబాబు పాలనకు తేడాను ప్రజలు గమనించాలి. నందిగామలో గత ఐదేళ్లు పాలించిన తెలుగుదేశం ఎమ్మెల్యే సాధించింది ఏమీ లేదు.నేడు నందిగామ అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుంది అంటే కేవలం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కృషితోనే అభివృద్ధి చేస్తున్న వారికే ప్రజలు అండగా ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జయరాం,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దోష రహిత తుది ఓటర్ల జాబితా రూపొందించాలి






ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రత్యేక్ష సంక్షిప్త సవరణ లో భాగంగా నమోదైన దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి దోష రహిత తుది ఓటర్ల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ప్రత్యేక్ష సంక్షిప్త సవరణ - 2024, గృహ నిర్మాణాలు, జగనన్నకు చెబుదాం, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాలపై బుధవారం కలెక్టరేట్ నుండి రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఫామ్ 6,7,8 దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక్ష సంక్షిప్త సవరణ–2024లో భాగంగా అక్టోబర్ 27వ తేదిన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామన్నారు. ఈ జాబితా పై అభ్యంతరాలు, సవరణలకు సంబంధించి నమోదవుతున్నఫామ్ 6,7,8 ధరఖాస్తులను సంబంధిత అధికారులు ఆయా లాగిన్ లలో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంపై ఆయా నియోజకవర్గాలలో 50 శాతం కన్నా ఎక్కువ పెండెన్సీ ఉన్న బీఎల్వోల పై చర్యలు తీసుకొనేందుకు కూడా వెనుకాడవద్దన్నారు. బీఎల్వో లు క్షేత్రస్థాయిలో సక్రమంగా పనిచేసిన నాడే ఓటర్ల పక్కాగా రూపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతిరోజు కొంతసమయాన్ని అధికారులు దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరన్నారు. స్పెషల్ క్యాంపైన్ రోజుల్లోనూ ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానంలో నమోదు అవుతున్న ఫారం–6, 7,8 ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పూర్తి ఆధారాలతోనే ఓటర్ల తొలగింపు చేపట్టాలని ఇందుకు మరణ ధృవీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. నియోజకవర్గం నుండి వేరే నియోజకవర్గానికి వలస వెళ్లిన, శాశ్వత వలస వెళ్లిన ఓటర్లకు సంబంధించి జాబితాను సూక్ష్మ పరిశీలన చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధంగా ఎలక్ట్రోలర్ పాపులేషన్ రేషియో (ఇవి రేషియో) ఉండేలా జాబితా రూపొందించాలన్నారు. 2024 జనవరి 5వ తేదిన ప్రచురించే జాబితా దోష రహిత తప్పులు లేని తుది ఓటర్ల జాబితాగా ఉన్నట్లయితే ఎన్నికల సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉంటుందని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. జగనన్న లేఅవుట్లలో నిర్మాణాలు జరుపుకుంటున్న గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్టేజి కన్వర్షన్ తప్పసరన్నారు. వారంవారి లక్ష్యాలు పూర్తికావాలన్నారు. బిలో బేస్మెంట్ స్థాయి ఏ లే అవుట్లలోనూ ఉండకూదన్నారు. రూఫ్ క్యాస్టింగ్ దశలలో ఉన్న నిర్మాణాలు పూర్తి చేసినట్లయితే మెరుగైన లక్ష్యాలు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. లే అవుట్లలో జరుగుతున్నా పనులను ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. నియోజకవర్గాల వారిగా నిర్దేశించిన గృహ నిర్మాణాలను ఏడు వారాలలో పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ డిల్లీరావు ఎంపిడివోలు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీడియోకాన్ఫరెన్సో డిఆర్వో ఎస్ వి నాగేశ్వరరావు, సివిల్ సప్లైస్ డియం వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి రజిని కుమారి, ఎలక్షన్ సెల్ సూపరిండెంటెంట్ సిహెచ్. దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరిస్తాం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై రాష్ట్ర కమిటీ సమావేశం ఏపీ రెవెన్యూ జేఏసీ చైర్మన్ వి ఎస్ దివాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జి ధైర్యం, ప్రధాన కార్యదర్శి సత్యరాజు అధ్యక్షతన పూజిత కన్వర్షన్ హాల్ విజయవాడలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగినది. ఆయా జిల్లాల నుండి వచ్చిన జిల్లా, అధ్యక్ష కార్యదర్శుల అభిప్రాయాలను పరిగణలో కి తీసుకొని రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు అందరూ కలిసి కార్యాచరణ చేసి విజ్ఞాపన పత్రం అందరి అనుమతితో సమావేశం నుంచి బయలుదేరి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి క్యాంపు కార్యాలయంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై వినతి పత్రం అందించారు. వీఆర్ఏల కనీస వేతనము 18000 ఇవ్వాలని, ప్రస్తుత, అన్ని నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్, వాచ్ మెన్ అటెండర్, డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులను వీఆర్ఏల చేత భర్తీ చేయాలని కోరారు. వృద్ధాప్యంలో ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల స్థానం లో వారి వారసులను నామినీలుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరిస్తానని ఖచ్చితమైన హామీ ఇచ్చారు.
**నూతన కమిటీ ఎన్నిక :** రాష్ట్ర కమిటీ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ట్రెజరర్ గా నంద్యాల జిల్లాకు చెందిన నారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అనకాపల్లి జిల్లా యస్.రాయవరం మండలం కు చెందిన కే.లోవరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అంకయ్య, నెల్లూరు జిల్లా రాష్ట్ర సహాయ కార్యదర్శి గా హజరత్, నెల్లూరు జిల్లా రాష్ట్ర సహాయ ఉపాధ్యక్షులుగా గంగరాజు, కాకినాడ జిల్లా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నాగేశ్వరరావు పల్నాడు జిల్లా, నూతన రాష్ట్ర కమిటీ లో బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర కమిటీ సమావేశానికి వచ్చిన అన్ని జిల్లాల వీఆర్ఏలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏపీ రెవెన్యూ జేఏసీ నాయకులు వాస దివాకర్, రాష్ట్ర అధ్యక్షులు జి. ధైర్యం, ప్రధాన కార్యదర్శి కె.సత్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాల భాస్కర నగర్ రెండో వీధి కట్టనుంచి పున్నమి ఘాట్ రోడ్డుకు మెట్లు నిర్మించాలి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్థానిక భవానిపురం బాల భాస్కర్ నగర్ రెండో వీధి కట్ట నుంచి పున్నమి ఘాట్ రోడ్డు మీదకి మెట్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, మెట్లు నిర్మించేందుకు సహకారం అందించాలని జనసేన మైనార్టీ నాయకులు, నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) కు అక్కడి స్థానిక ప్రజలు విన్నవించారు. బుధవారం స్థానికుల విజ్ఞప్తి మేరకు గయాజుద్దీన్ ఆ ప్రాంతంలో పర్యటించారు. గతంలో కట్టమీద నుంచి మెట్లు కిందకు ఉండేవని, మెట్ల మీదనుంచి తమ రాకపోకలు సాగేవని స్థానిక ప్రజలు చెప్పారు. అయితే దాదాపు రెండేళ్ల క్రితం అక్కడి మెట్ల దారిని తొలగించారని నాటి నుంచి మెట్లు లేక పోవడంతో ఎగుదుదిగుడు రాళ్లపై నడవలేక మహిళలు, చిన్నారులు నానా ఇబ్బందులు పడుతున్నారని వారు గయాజుద్దీన్ దృష్టికి తీసుకువచ్చారు. కట్ట మీద నుంచి పున్నమి ఘాట్ రోడ్డుకు దిగేందుకు వీలుగా మెట్ల కోసం తాము 40వ డివిజన్ కార్పొరేటర్ అంజనేయ రెడ్డి ని అడిగినా ఆయన పట్టించుకోలేదని, మీరు జనసేనకు ఓట్లు వేశారని చెబుతూ మెట్లు నిర్మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ కట్టపై నుంచి కిందకు మెట్లు లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అయినా అధికారులు స్పందించకపోతే తన సొంత ఖర్చుతో మెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. అలాగే ప్రస్తుతం బాల భాస్కర్ నగర్ రెండో రోడ్డులో సిమెంటు రోడ్డు, సైడు కాలువలు వేస్తున్నారని, అయితే కాలవల కింద మంచినీటి పైపులైన్లు ఉండటం ఆందోళనకరమని అన్నారు. మంచినీటి పైపులైనులో మురుగునీరు కలవకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.



ఒకవైపు రోడ్డును కబ్జాకీ యత్నిస్తూ

## అసత్య ఆరోపణలు

**మాస్థలం కన్న ముందు పక్కన స్థలం కబ్జా చేయటానికి ప్రయత్నం**

**ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ (సత్యం)**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఒకవైపు 33 అడుగులు రోడ్డు కబ్జాకు యత్నించి అడ్డంగా నిర్మాణం చేపడుతూ అనరానిమాటలు మా వాళ్ళని అన్న ఆ అమ్మా యి ఇప్పుడు తన మీద ఆరోపణలు చేయడం సరైనది కాదని నగరంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ(సత్యం) అన్నారు. కోగంటి సత్యం పై వచ్చిన ఆరోపణలపై ఆయన విచారం వ్యక్తం చేశారు. సితార సెంటర్ సమీపంలో ఓ స్థలం వివాదాల్లో తనను ఇన్వాల్ చేయడం పట్ల సత్యం బుధవారం వివాదాస్పద స్థలంలోనే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్థలానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. తనవద్ద 60 ఏ, దశాబ్దాల క్రితం వున్న స్థలం కొనుగోలు ఆధారాలు విలే కరులకు చూపిం చారు. రోడ్డుని తనపై ఆరో పణలు చేసిన ఆ అమ్మాయే కబ్జా చేసి నిర్మా ణం చేయడానికి వస్తే తాము స్పందన లో కంప్లైంట్ పెట్టా మని పిర్యాదు నకలు చూపించారు. రెవెన్యూ ఆఫీస్ లో ఎమ్మార్వో కి ఇచ్చా ము. కోర్టు స్టే ఇచ్చిం దన్నారు. పత్రికలలో రాసేటప్పుడు కొంచెం మమ్మలను కూడా సంప్ర దిస్తే బాగుండేదని తమవద్దున్న పక్కా ఆధారాలు ఉన్నా గాని తనపై నిరాధారమైన ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. మేము ఎక్కడా కబ్జా చేసిందనేది లేదు మీరు ఎక్కడైనా విచారించుకోండి. నా దగ్గర అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయని లేఔట్ పేపర్స్, డాక్యుమెంట్స్, మీడియా వారికీ చూపించారు. సర్వే నెంబర్ కూడా తేడా చూపిస్తున్న ఆమె ఆరోపణల్లో వస్తావాలు లేవన్నారు.

# సుందరీకరణ పనులకు శంకుస్థాపన







**విజయవాడ బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ కింద ఉన్న పిల్లర్స్కు గ్రీనరి వర్క్స్**

**వర్టికల్ గార్డెన్స్ తో పెరుగుతున్న విజయవాడ అందాలు**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరం వర్టికల్ గార్డెన్స్ తో అత్యంత సుందరంగా కనపడడానికి, విజయవాడ తూర్పు నియోజకవర్గం, 8వ డివిజన్లో బెంజ్ సర్కిల్ దగ్గర ఉన్న 17వ నంబరు పిల్లర్ దగ్గర నుండి రమేష్ హాస్పిటల్ వరకు ఉన్న పిల్లర్లకు గ్రీనరి వర్క్ కు బుధవారం ఉదయం నగర మేయర్ రాయనా భాగ్యలక్ష్మి, విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ దేవినేని అవినాష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్య లక్ష్మి మాట్లాడుతూ నగరం హరితహారంగా అత్యంత సుందరంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాలంటే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, 15వ ఆర్థిక సంఘం నిధులతో 800 మీటర్ల దూరామ్ వరకు ఈ గ్రీనరి వర్క్స్ ఉంటుందని తెలియజేశారు, గతంలో బెంజ్ సర్కిల్ కి ఒకవైపు గ్రీనరి, ఫెన్సింగ్, వర్టికల్ గార్డెన్స్, వాటికి నీటి సరఫరా, పెయింటింగ్స్ ఎలా ఉన్నాయో అదే తరహాలో ఈ పిల్లర్స్కు కూడా జరుగుతుందని తెలియజేశారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం అందించే ఈ పిల్లర్ల శంకుస్తాపనే కాకుండా పనులు త్వరగా పూర్తి చేస్తారని, విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ దేవినేని అవినాష్ సహాయ సహకారాలతో విజయవాడ ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రత్యేకించి విజయవాడ తూర్పు నియోజకవర్గం లో ఉన్న బిఆర్ అంబేద్కర్ పార్క్ పనులు, ప్రతి డివిజన్లో ఉన్న అనేక అభివృద్ధి పనులు అధికారుల సమన్వయంతో ప్రభుత్వం నుంచి నిధులను సేకరించి తూర్పు నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క డివిజన్ అభివృద్ధి చెందాలని కంకణం కట్టుకున్నారు దేవినేని అవినాష్ అని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు ఈ సందర్భంగా విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ దేవినేని అవినాష్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్ల సహాయ సహకారాలతో విజయవాడ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విజయవాడ అభివృద్ధి పరంగా కొత్త రూపం తీసుకుంటుందని. విజయవాడ డెవలప్మెంట్ హబ్ గా మారిందంటే దాని ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 19వ డివిజన్ కార్పొరేటర్ రెహనా నాహిద, 2వ డివిజన్ కార్పొరేటర్ నిర్మల కుమారి, 3వ డివిజన్ కార్పొరేటర్ ప్రవల్లిక, కో-ఆప్టెడ్ మెంబెర్ సయ్యద్ అలీం, తదితరలు పాల్గొన్నారు.

# చంద్ర కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న దివంగత సిటీకేబుల్ రిపోర్టర్ కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం అందించారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో 5 వేల రూపాయల నగదు అవనిగడ్డ ప్రస్క్లబ్ ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావుకు అందచేశారు. ఆర్ అండ్‌బి డిఇ వరలక్ష్మీ 10 వేల రూపాయల నగదు, అవనిగడ్డ మండల ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు 5 వేల రూపాయలు, మర్రిపాలెం ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ ఉషారాణి 2 వేల రూపాయలు, ఆర్ అండ్ బి ఉద్యోగి ఎం మోహన్‌రావులు 1000 ల నగదును శ్రీనివాసరావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దివి సారంగపాణి అయ్యంగార్, ప్రస్క్లబ్ సభ్యులు కోట సుబ్బారావు, కోట యూరిగగారిన్, చందు శ్రీనివాసరావు, జె ఎస్ శాస్త్రి, అలపర్తి గోపాలకృష్ణ లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలకు 16 మంది నోడల్ అధికారులు నియామకం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వచ్చే ఏడాది 2024లో జరగనున్న లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో వివిధ అంశాలలో సమర్థవంతంగా ఎన్నికల విధుల పర్యవేక్షణకు 16 మంది నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలు(స్వీప్) నిర్వహణకు నోడల్ అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వారికి సహాయకులుగా, ఈఆర్వోలు, ఏఈఆర్వోల సమన్వయ విధులు జిల్లా సహకార శాఖ అధికారి వివి ఫణికుమార్, జిల్లా వృత్తి విద్యాధికారి బి ఎస్ ఆర్ వి ప్రసాద్ నిర్వహించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

శాంతిభద్రతలు, నిఘా పర్యవేక్షణ, భద్రతా ప్రణాళిక నోడల్ అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వారికి సమన్వయ అధికారులుగా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఏ శ్రీధర్, అదనపు పోలీసు అధికారి ఆర్ శ్రీహరిబాబులను నియమించారు. ఓటర్ల జాబితా తయారీ ఈఆర్ఓ లతో సమన్వయ నోడల్ అధికారిగా డి ఆర్ ఓ పెద్ది రోజాను, మాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జెడ్పీ ఉప ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఏ శ్రీనివాసరావు,, వారికి సమన్వయ అధికారులుగా జిల్లా ఖజానా లెక్కల అధికారి ఎస్ రవికుమార్, ఎన్ఐసి జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి ఫణి కృష్ణను నియమించారు. పోలింగ్ అధికారులు సిబ్బందికి శిక్షణ నిచ్చే నోడల్ అధికారిగా డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, పోలింగ్ సామాగ్రి నిర్వహణకు మూడవ అధికారిగా జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వెంకట్రావు, రవాణా నిర్వహణ నోడల్ అధికారిగా జిల్లా రవాణా అధికారి ఎం పురేంద్ర, జిల్లా ప్రజా రవాణా అధికారి (ఏపీఎస్ఆర్టీసీ) ఏ. వాణిశ్రీ, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్. శ్రీనివాసరావు, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటీ నిర్వహణ నోడల్ అధికారిగా జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి (ఎన్ఐసి) ఫణి కృష్ణ, ఈవీఎంల నిర్వహణ మోడల్ అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి ఎస్ వి నాగేశ్వర్ నాయక్, సమన్వయ అధికారిగా జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి (ఎన్ ఐ సి)ఫణి కృష్ణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) నోడల అధికారిగా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి జ్యోతి బసును, ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు నోడల్ అధికారులుగా జిల్లా ఆడిట్ అధికారి వై సూర్య భాస్కరరావు, జిల్లా సహకార అధికారి వివి ఫణి కుమార్, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబిఎస్ నిర్వహణ నోడల్ అధికారిగా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె. రాములు నాయక్, మీడియా నిర్వహణకు నోడల్ అధికారిగా జిల్లా సమాచార పౌర సంబంధాధికారి ఎం.వెంకటేశ్వర ప్రసాద్, కమ్యూనికేషన్ ప్రణాళిక నిర్వహణకు జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ శ్రీనివాసరావు, జిల్లా ఆర్థిక, గణాంక అధికారి ఎం జగదీష్, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం, ఓటరు హెల్ప్ లైన్ నిర్వహణకు నోడల్ అధికారిగా జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి కె అప్పారావు, ఎన్నికల పరిశీలకుల కార్యక్రమాల సమన్వయ విధుల నోడల్ అధికారిగా డ్వామా పిడి జీవి సూర్యనారాయణ ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మంత్రి జోగి కుమార్తె వివాహ వేడుకల్లో సీఎం, ఎంపీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగళగిరి ఓ కన్వెన్షన్ హాలులో జరుగుచున్న ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణశాఖ మంత్రి, పెడన నియోజకవర్గ శాసన సభ్యులు జోగిరమేష్ కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

## శ్రీ సత్య సాయి బాబాకు ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు



**నందిగామ, నవంబర్ 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు పేట శ్రీ సత్య సాయి నిలయంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 98 వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండి తోక అరుణ్ కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సత్య సాయి జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహిం చిన వ్యాసరచన పోటీల విజేతలకు ఎమ్మెల్సీ బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ ని శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ కన్వీనర్ ఉప్పుటూరి వాసుదేవరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999